తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
25 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

## ఫీల్డ్ లెవల్‌లో కలెక్టర్ పర్యటన.. అధికారులపై సీరియస్!

○ ముత్తారం మండలంలో నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి
○ రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి కార్యాలయాన్ని ప్రారంభించాలి
○ పాఠశాల అభివృద్ధి పనులు వేసవి సెలవుల్లో పూర్తి చేయాలి
○ ముత్తారం మండలంలో ఫీల్డ్ స్థాయిలో పనులను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి/ముత్తారం,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** ముత్తారం మండలంలో నిర్మిస్తున్న నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలో నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలిలిమాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులను వేగవంతం చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2, నాటికి కార్యాలయాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకుని పనులు గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే మండలంలో చేపట్టిన 28 పాఠశాల అభివృద్ధి పనులను వేసవి సెలవుల్లో పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలల్లో పెయింటింగ్ సహా అన్ని పనులు సమయానికి పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ మధుసూదన్, ఏఈ పీఆర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ నేతలారా ఖబడ్దార్

○ మీ ఇళ్ల ముందు చెత్త కుప్పలు, కుళ్లిపోయిన కుక్కలను వదిలేస్తాం ○ డంపింగ్ యార్డుతో వచ్చే దుర్గంధం ఎంత భయంకరంగా ఉంటుందో రుచి చూపిస్తాం ○ డంపింగ్ యార్డు నిర్ణయాన్ని రద్దు చేయకపోతే మిమ్ముల్ని హుజూరాబాద్ లో తిరగనీయం ○ అడుగడుగునా అడ్డుకుని తీరుతాం- ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లను కలిసి ఫిర్యాదు చేస్తాం ○ అతి త్వరలో గవర్నర్ ను కలుస్తాం○ అవసరమైన న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం ○బీజేపీ పోరాటాల్లో భాగస్వాములు కావాలి ○ కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

వార్తా లోపలి పేజీలో

## లింగాపూర్ బ్రిడ్జి మరమ్మత్తులు చేసేది ఎప్పుడు?

### బ్రిడ్జి వద్ద తారు రోడ్డు అయ్యేనా

### రెండు మండలాల ప్రజల కష్టాలు తిరేనా..

**సిరికొండ, ధర్పల్లి ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
సిరికొండ, దర్పల్లి మండలాల నుండి నిజామాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో లింగపూర్ బ్రిడ్జి వద్ద తారు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీంతో ఈ రెండు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రెండు చక్రాల వాహనదారులు జారిపడే ప్రమాదం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిల్వ ఉండటం వల్ల రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాల రాకపోకలు కూడా ఆలస్యమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లింగపూర్ బ్రిడ్జి వద్ద తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిరికొండ, దర్పల్లి మండలాల ప్రజలు కోరుతున్నారు.



## కాంతి హై స్కూల్ లో అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానం

**ఆర్మూర్, ఏప్రిల్ 24 (జనంసాక్షి):**
ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ లోని కాంతి హై స్కూల్ లో అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రధాన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థిని విద్యార్థుల మెరుగైన ప్రదర్శనకు అకాడమిక్ ఇంప్రూమెంట్, బెస్ట్ హ్యాండ్ రైటింగ్ ఆఫ్ ది ఇయర్, స్పోకెన్ ఇంగ్లీష్, డిసిప్లిన్ స్టార్, బెస్ట్ ఇన్ ఆర్ట్స్, మోస్ట్ ప్రోక్టివ్, క్రియేటివ్ థింకర్స్,బెస్ట్ ఇన్ అటెండెన్స్ ఫర్ ద అకాడమిక్ సంవత్సరానికి గాను అవార్డులను, సర్టిఫికెట్లను పాఠశాల ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా విద్యార్థిని,విద్యార్థులు జిల్లా,రాష్ట్ర స్థాయిలలో అత్యద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ వారి లక్ష్యసాధనకు అవసరమైనటువంటి మెలకువలు నేర్పుతూ భవిష్యత్తులో విజయం సాధించే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలోనూ సృజనాత్మకతను




వెలికితీయడానికి అవసరమైనటువంటి ప్రణాళికలను రూపొందిస్తూ వారిని ఉత్తేజపరుస్తూ జిల్లా,రాష్ట్రస్థాయి లో ఐఐటి,అబాకస్,వేదిక్ మాథ్స్ అనేక అంశాల్లో వారికి భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉండేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

○ సెంటర్ల వద్ద రైతన్నలు జాగ్రత్తలు తీసుకోవాలి..
○ సెంటర్ ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి..

**చిగురుమామిడి ఏప్రిల్ 24(జనంసాక్షి):** ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల కనూర్ గ్రామంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్యలతో కలిసి చైర్మన్ తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టే రైతులు చాలా



జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు, హమాలీలకు అందుబాటులో త్రాగు నీరు, నీడతోపాటు తదితర సౌకర్యాలు కల్పించాలని సెంటర్ ఇన్చార్జికి తెలిపారు. సెంటర్ వద్ద రైతులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తక్షణమే వైద్యుల సలహాలు తీసుకోవాలని చెప్పారు. రైతులు కష్టించి పండించిన వరి పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా ఓపికతో మద్దతు ధర 2389రూపాయలకు విక్రయించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సెంటర్ ను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజా ప్రతినిధులను, హమాలీలను, టాక్టర్స్ ఓనర్స్ ను వారు కోరారు. రైతుల సంక్షేమమే మిగతా 4లో



## గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో

# ఆపరేషన్ల సంఖ్య పెంచాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- క్రిటికల్ కేర్, ఐసీయూ,ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలు ప్రారంభించాలి**

**- గోదావరిఖని జనరల్ హాస్పిటల్**

– జనరల్ సర్జన్ విభాగం అధికారుల తో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) : గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గోదావరిఖని జనరల్ హాస్పిటల్ పనితీరుపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్యను పెంచాలని, ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ కేర్ ఐసీయూలో సర్జరీలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని గమనించి, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బంది విధులను కచ్చితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, డి సి హెచ్ ఎస్ శ్రీధర్, హెచ్ఓడీ డాక్టర్. మంజూష, డాక్టర్ కృపా బాయి,డాక్టర్ లు అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన కొలనూర్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు జిల్లా కలెక్టర్ నగదు పురస్కారం



పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :
కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా కూలీల హాజరును నమోదు చేయడంలో స్వప్న విశేష ప్రతిభ పథకం అమల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామం జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. గత వారం రోజులుగా నిరంతరాయంగా రోజుకు గరిష్టంగా 194 మంది కూలీలతో పని చేయిస్తూ జిల్లాలోనే రికార్డు స్థాయిలో కూలీల హాజరును నమోదు చేస్తున్నందుకు గాను, ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మిడి దొడ్డి స్వప్నను జిల్లా యంత్రాంగం అభినందించింది.ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లిగౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షలి స్వప్న కు ర 5,000 రూపాయలు నగదు పురస్కారం (చెక్ రూపంలో) అందించి సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కొలనూర్ గ్రామం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జిల్లాలోని ఇతర పంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో కూలీలకు గరిష్ట స్థాయిలో పని కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని,అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.



## యువత గెలుపు స్ఫూర్తితో ముందుకు సాగాలి

**బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష**

పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :
యువత వ్యసనాలకు దూరంగా ఉండి,క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని బీసీ జేఏసీ చైర్ పర్సన్ శ్రీమతి దాసరి ఉష పిలుపునిచ్చారు.గత పది రోజులుగా పెద్దపల్లి నియోజకవర్గవ్యాప్తంగా ఆమె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యోతిబా ఫూలే - అంబేద్కర్ జై యుగం.క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా,శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో మ్యాచ్ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి దాసరి ఉష మాట్లాడుతూ మహనీయులైన జ్యోతిబా ఫూలే,అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో యువత అట్టడుగు స్థాయి నుండి ఎదగాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాలుపంచుకోవడం ముఖ్యమని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామీణ క్రీడాకారుడిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.అనంతరం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఎలిగేడు టీం విజేతగా నిలవగా,శివపల్లి టీం రన్నరప్‌గా నిలిచింది.విజేతలకు రూ.10వేల నగదు మరియు షీల్డ్‌ను,రన్నరప్‌కు రూ.5వేలు మరియు షీల్డ్‌ను ఆమె అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్,ఉప సర్పంచ్ ముంజం నరేష్,నర్సాపూర్ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్,టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి,అసెంబ్లీ కోఆర్డినేటర్లు అబ్దుల్ మాలిక్,బొల్లం భూమేష్,మొలుమూరి శేఖర్,ఆర్గనైజర్లు బి.వినోద్,ఎ.రమేష్, జి.అక్షయ్,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి జయంతి ఇక రాష్ట్ర పండుగ

# పెద్దపల్లి ఆర్యవైశ్యుల హర్షాతిరేకాలు!

**శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటింపు**

**సందర్భంగా పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం**

పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :
తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర కార్యక్రమముగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేసింది.జి.వో నం. 67 ప్రకారం, ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ ఏడాది ఏప్రిల్ 26న జయంతి ఉత్సవాలు రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించబడనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గ సభ్యులకు, ప్రభుత్వ విప్ గౌరవ పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి, కాంగ్రెస్ పెద్దలకు మరియు రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కి పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జెండా కూడలిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఇతర ప్రజాప్రతినిధుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ సంఘం అధ్యక్షులు మంచాల వరప్రసాద్, జిల్లా అధ్యక్షులు నలమాసు ప్రభాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంచాల జ్యోతి, మున్సిపల్ కౌన్సిలర్ ఇల్లందుల రజిని కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి అల్లెంకిలింగమూర్తి, జిల్లా కోశాధికారి ఎల్లంకి రాజేందర్, మండల గౌరవ అధ్యక్షులు మంచాల లక్ష్మణమూర్తి, పట్టణ కిరాణావర్తక సంఘం అధ్యక్షులు కొమురవెల్లి జయప్రకాష్ ,తాటిపెల్లి సతీష్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెలిశాల నవీన్ కుమార్, మాజీ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పెద్ది వెంకటేశ్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పాంపాటి శ్రీకాంత్, న్యాయ సలహాదారు తొడుపునూరి వెంకటేశం, సంయుక్త కార్యదర్శులు అల్లెంకి మారుతి, తోడుపునూరి శ్రీధర్, సభ్యులు కండెం రమేష్, ఏలుగూరి వరహగిరి,కటుకూరి అమర్లింగం, ఆర్యవైశ్యులు నీల సజై, ప్రభాకర్, నగునూరి శ్రీనివాస్, గుంత వెంకటేష్, సంకీస ఆంజనేయులు, తమ్మిశెట్టి దామోదర్, కోలేటి శ్రీనివాస్,పుల్లూరి కృష్ణ,అల్లెంకి ప్రభాకర్ మరియు ఇతర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరై విజయవంతం చేశారు.

## పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ప్రతి ఓటర్ ని మ్యాపింగ్ చేయుటకు నేడు అవగాహన కార్యక్రమం

**- పెద్దపల్లి తహశీల్దార్ డిరాజయ్య**

పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :



2026 లో భాగంగా పెద్దపల్లి మునిసిపల్ పరిదిలో గల 2, 3, 4, 5, 21 మరియు 23 వార్డులలో ఉన్న 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ స్టేషన్లకు సంభందించిన ప్రతి ఓటరుని మ్యాపింగ్ చేయుటకు మరియు అవగాహన కలిపించుటకు తేది:25.04.2026 శనివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమం ను (ఐటిఐ), కళశాల పెద్దపల్లి నందు ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి తాసిల్దార్ డి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో 01.07.1987 సంవత్సరం తర్వాత జన్మించిన ఓటర్స్ 2002 లో వారి యొక్క తల్లి తండ్రులు లేదా తాత/ నానమ్మ ఎక్కడ వోటర్ గా ఉన్నారో వాటి వివరాలు తెలపాల్సి ఉంటుందని. ఇలా తెలిపిన వివరాలతో (బి ఎల్ ఓ) ఆన్లైన్ లో వారి యొక్క వివరాలను సెర్చ్ చేసి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని. కావున అందరు ఓటర్లు మీ యొక్క పూర్తి వివరాలను బి ఎల్ ఓ కు ఇచ్చి సహకరిచగలరన్నారు.

## ఈ నెల 28న ముఖ్యమంత్రి ఇంటికి ఏఐఎస్ఎఫ్ పాదయాత్ర

**- విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**

**- (ఏఐఎస్ఎఫ్జిల్లా అధ్యక్షులు సాయి ఆజాద్**




పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) :
రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 28న ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆజాద్ ప్రకటించారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో "ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర" కార్యక్రమం వాల్ పోస్టర్లు ఏ ఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సమితి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ విద్యార్థులు పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు వార్షిక ఫీజులు పరీక్ష ఫీజులు చెల్లించి హాల్ టికెట్స్, సర్టిఫికెట్స్ తీసుకోవాలని విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోతే విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత విద్యార్థులకు చెల్లించాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం అన్యాయం అన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సన్మానించిన నాయి బ్రాహ్మణ సంఘం నేతలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :
మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బిరుదు రాధాకృష్ణ ను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శాలువా కప్పి బొక్కటను అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అలాగే పట్టణం అభివృద్ధితో పాటు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో కృషి చేస్తానని గతంలో జరగని అభివృద్ధిని ప్రస్తుతం పాలకవర్గ సభ్యుల సహకారంతో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, కందునూరి సమత కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నేతలు వద్లూరి శ్రీనివాస్, బట్లూరి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, శ్రీకాంత్, రాజు,అరుణ్, శ్రీకర్, కృష్ణ, కిరణ్,సాగర్ లతోపాటు పలువు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు
- చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్
- పాలకవర్గంతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గన్నేరువరం, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్, ఉప సర్పంచ్ ప్రవళిక పాలకవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు నేరుగా కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన, బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి సరైన గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన గ్రేడ్?ఏ రకానికి క్వింటాల్‌కు రూ. 2,389 ధర లభిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులకు సౌకర్యాలు కల్పించామని, త్రాగునీరు సహా అన్ని అవసరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులకు బార్దాన్ సంచులు సమృద్ధిగా అందించాలని, కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. అకస్మాత్తుగా వర్షాలు పడినపుడు రైతులకు టార్పాలిన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు



**మల్లాపూర్, ఏప్రిల్ 24(జనంసాక్షి)** మండల కేంద్రం లో మేజర్ గ్రామ పంచాయతీ లో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ సంస్థలకు (ఖఖీఎబ) రాజ్యాంగ హోదాను కల్పిస్తూ, 1993లో ఇదే రోజున అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ను స్మరించుకోవడానికి భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు . 2010లో మొదటిసారిగా జరుపుకున్న ఈ దినోత్సవం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణను మరియు క్షేత్రస్థాయి సాధికారతను ప్రోత్సహిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సోమ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,కొంపెల్లి రాకేష్,భుక్యా శేఖర్,అల్లె లత,ఏనుగు లక్ష్మి-వెంకట్ రెడ్డి,అరికుప్పల చిన్న రాజం,ఎనుగంటి నరేష్,ముత్యాల గంగారాజం,ఆశా కార్యకర్తలు సుజాత,ముద్దం సరిత,ఆడెపు జ్ఞానేశ్వరి, ముద్దం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,కొనుగోలు సెంటర్ల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాకా మేనేజర్ కృష్ణ గౌడ్,మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ గౌడ్, వార్డుసభ్యులు పిట్టల తిరుపతి,ఎండి రజాక్,మర్రి విజయలక్ష్మి,హాకా సెంటర్ ఇంచార్జ్ లు రాగుల శ్రీకాంత్ రెడ్డి, రాగుల నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సాంబారి బాబు,గజ్జేల రాములు,జిపిఓ బాలరాజు,పెసరి రాజేశం,బరిగేల సదానందం, కయ్యం సురేష్,జనసేన పార్టీ మండల ఇన్చార్జి గుండా సాయిచంద్,కయ్యం రవి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన రాంచందర్కు సన్మానం



**మల్లాపూర్, ఏప్రిల్ 24( జనంసాక్షి)** మల్లాపూర్ మండల నూతన ఎమ్మార్వో గా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన రాం చందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన మండల రైస్ మిల్ యూనియన్ వారు, సాతారం సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ అలాగే రైస్ మిల్ ఉన్నను వారు సన్న రకాల వారిని వర్షాకాలంలో పండించాలని ఎమ్మార్వో ఎమ్మార్వో కు ఫ్లెక్సీ తో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైస్ మిల్లు నాయకులు మరియు సాతారం మాజీ ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోతవేణి తుక్కా గౌడ్ లు ఉన్నారు.

## ఏద్దండి నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)** ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన శుభాకాంక్షలు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి శ్రవణ్ రావు, మాజీ సర్పంచ్ మాజీ డైరెక్టర్ కట్ట బాపూరావు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మెంగని మనోహర్, మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, గన్నే వాని పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్, సోషల్ మీడియా వారియర్స్ నాని, పల్లె సత్యం గౌడ్,గన్నే స్వామి, వంగూరి దిలీప్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించిన సర్పంచ్ బొమ్మిన ఆంజనేయులు

**ముస్తాబాద్ ఏప్రిల్ 24( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మిన ఆంజనేయులు తన సొంత ఖర్చులతో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ పాకెట్లు మంచినీళ్లు సొంతంగా డబ్బులు పెట్టి అందించారు. మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత ఉండడం వలన కూలీలు ఆరోగ్యంగా ఉండడానికి మజ్జిగ పాకెట్లు ఎంతగానో ఉపయోగపడతాయి ఉదయం పూట తొందరగా వెళ్లి పని ముగించుకొని ఇంటికి చేరుకోవాలి. ఆరోగ్యంగా ఉండాలని కూలీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి బాలకృష గౌడ్ పాల్గొన్నారు



## ఏప్రిల్ 25న కవితక్క బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** ఏప్రిల్ 25న కవితక్క బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డిపేట మండల జాగృతి ఇంచార్జీ కదిరే భాస్కర్ గౌడ్ శుక్రవారం ప్రజలను కోరారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ఏప్రిల్ 25న అద్వయ కాన్వెన్షన్ మునిరాబాద్ మేడ్చల్‌లో జరుగుతుందన్నారు. నూతన రాజకీయ పార్టీ ఆవిష్కరణ సభకు ఎల్లారెడ్డిపేట మండలంలో అన్ని గ్రామాల నుండి మహిళలు, జాగృతి కార్యకర్తలు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సభను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డిపేట మండల ఇంచార్జి కదిరే భాస్కర్ గౌడ్ కోరారు.

## ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా..!

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలందుబ్బపల్లి గ్రామపంచాయితీని మంథని మండలంలోని అత్యుత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఇందిరమ్మ రాజ్యం సాధ్యమని ఆమె తెలిపారు. శుక్రవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కృష్ణవేణి అధ్యక్షతన పంచాయతీరాజ్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అండతో దుబ్బపల్లి గ్రామపంచాయితీని అభివృద్ధి పథంలో నడిపినందుకు కృషి చేస్తారని ఆమె తెలిపారు. గతంలో గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని తీర్మానం చేయడం జరిగిందని, తీర్మానానికి అనుకూలంగా గ్రామంలో ప్రతి ఒక్కరు సహకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామస్తుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని బెల్ట్ షాపులు బంద్ చేయించడం జరిగిందని ఆమె వివరించారు. బెల్టు షాపుల బందుపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మంథని మండలంలోని మొట్టమొదటిసారి దుబ్బపల్లి గ్రామంలోనే ప్రజల సహకారంతోనే బెల్ట్ షాపులు బంద్ చేయడం జరిగిందని ఆమె వివరించారు. గ్రామ నియమ నిబంధనకు లోబడి ప్రజలు అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ ప్రత్యేక సమావేశంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం..!

### - గ్రామసభలో సర్పంచ్ రంగు సత్యనారాయణ

**మంథని, ( జనంసాక్షి ) :** ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం అని కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని జిపి ఆవరణలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తనతోపాటు తమ పాలకవర్గ సభ్యులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కమాన్ పూర్ గ్రామపంచాయతీలో పెండింగ్ పనులను పూర్తి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. పలువురు గ్రామస్తులు పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగదన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, వార్డు సభ్యులు మెరుగు కుమార్, పచ్చునూరి రాజు, తూటి రాజు, భోగి లక్ష్మి రమేష్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్య హక్కుల్ని పకడ్బందీగా అమలు చేయాలి

## ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా "ధర్నా పోస్టర్" ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)

ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ కుమార్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న భారీ ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడం అత్యవసరమని పేర్కొన్నారు. విద్య హక్కు చట్టం 2009ను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ధర్నాకు జిల్లాలోని ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలు తొలగి సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవ్వాలంటే విద్య హక్కును పకడ్బందీగా అమలు చేయడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అరికాల రమేష్, ఉపాధ్యక్షులు చెట్టిపల్లి నరేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కలికోట రేణుక, పట్టణ అధ్యక్షురాలు జ్యోత్స్న, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కొడూరి శ్రీహరి, కొనరావుపేట మండల అధ్యక్షులు గుండా శ్రీకాంత్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు మొగిళ్ల బాబు, సిరిసిల్ల నియోజక వర్గ కన్వీనర్ గుండవేని దేవరాజు, తంగళ్లపల్లి మండల కన్వీనర్ చంద్రశంకర్, పట్టణానికి చెందిన గాలి శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట యువకులు తుమ్మల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర పండుగగా ప్రకటించిన వాసవి మాత జయంతి

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

ముస్తాబాద్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)



ఆర్యవైశ్య కులదైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్యులంతా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కులస్తులను కోమట్లను గుర్తించి వారి ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికం గా నిర్వహించడం చాలా సంతోషదాయకమైన విషయం. ఆర్యవైశ్యులంతా సామాజికముగాను, ఆర్థికముగాను, రాజకీయం గాను ఎదిగి నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ముస్తాబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కూర సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

### అర్బన్ ఎమ్మెల్యే తో మాజీ సైనికుల సంక్షేమ సంఘం భేటీ

నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 24:(జనంసాక్షి)

మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాజీ సైనికులకు అందాల్సిన సంక్షేమ పథకాల్లో జాప్యం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆస్తి పన్ను, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్, ఇళ్ల స్థలం, వ్యవసాయ భూములు తదితర పథకాలు తొందరగా అమలు కావడం లేదని తన దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆస్తిపన్ను విషయంలో మున్సిపల్ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

**తమతో సమావేశం నిర్వహించిన మొదటి ఎమ్మెల్యే...**

మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మొదటి ఎమ్మెల్యే... ధన్ పాల్ సూర్యనారాయణ అని సంఘం జిల్లా అధ్యక్షుడు సూర హర ప్రసాద్ తెలిపారు. తమ సమస్యలను ప్రత్యేకంగా విన్నారన్నారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మధుసూదన్, సహాయ కార్యదర్శి రూపేష్ కుమార్, సలహాదారులు మోహన్, కోశాధికారి థామస్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ ఆత్మబలిదానం కలచివేసింది

### -కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలి

### - డాక్టర్ రఘు చిట్నేని

మెట్ పల్లి, ఏప్రిల్, 24(జనంసాక్షి)



నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని ప్రముఖ వైద్యుడు, సామాజిక సేవకుడు డాక్టర్ రఘు అన్నారు. హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఒక కార్మిక బిడ్డను కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తు న్నానని తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమని అన్నారు.ఆత్మహత్యలు ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని స్పష్టం చేశారు. మరణం నిశ్శబ్దాన్ని మిగిలిస్తుందని, కానీ పోరాటానికి సజీవమైన గొంతుక అవసరమని చెప్పారు.కార్మికులు నిరాశకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రాణాలు తీసుకుని కుటుంబాలను అనాథలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మన హక్కుల కోసం ఐక్యంగా పోరాడితే విజయం సాధ్యమవుతుందని అన్నారు.. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడాలని సూచించారు. శంకర్ గౌడ్ మరణానికి నైతిక బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్మికుల హక్కులు రాజ్యాంగబద్ధమైనవని గుర్తుచేశారు. వారికి రావాల్సిన ప్రయోజనాలు ఆలస్యం చేయకుండా అందించాలని అన్నారు. చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్మికుల ఆవేదనను ప్రభుత్వం గౌరవంగా వినాలని సూచించారు. ఇలాంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల సంక్షేమమే సమాజ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. శంకర్ గౌడ్ త్యాగం వృథా కాకుండా న్యాయం జరగాలని డాక్టర్ రఘు ఆకాంక్షించారు.

## యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి మిల్లులకు తరలించాలి

### బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక చక్రధరి

చిగురుమామిడి ఏప్రిల్ 24(జనంసాక్షి):

ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన కొనుగోలు సెంటర్ వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి మిల్లులకు తరలించాలని బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధరి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి ఐకేపీ సెంటర్ వద్ద తూకం వేసిన మొదటి వడ్ల లోడ్ ట్రాక్టర్ ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొంకట మౌనిక మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ల విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సెంటర్ వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడతో పాటు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,సిపి మాచమల్ల రజిత,మాతంగి అనిల్,సిర్ర వెంకన్న,మిట్టపెల్లి సన్నీ, కొంకట రజినీకాంత్,తాడ స్వప్న,మాతంగి శ్రవణ్, మిట్టపెల్లి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం..!

మంథని, ( జనంసాక్షి ) :

వాసవి కన్యక పరమేశ్వరి దేవి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేలా జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత ల చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ జిల్లా కన్వీనర్ కోలేటి సురేష్, ఆదివరాహ స్వామి దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్, కమాన్ పూర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తాటిపల్లి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ, నాయకులు తోట శ్రీనివాస్, తణుకు సుధాకర్, గుండా శ్రీనివాస్, గుండా సనీల్, గులగం ప్రసాద్, మాదూరు చందు, కోలేటి శ్రీనివాస్, కోలేటి శ్రీరాములు, మరాల రాజన్న, మరాల శ్రీకాంత్ లతో పాటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ గంగారెడ్డి

- గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు ఐదు వేలు పిక్స్ డిపాజిట్ చేసిన సర్పంచ్
- సర్పంచ్ పదవి కాలంలో ఉన్నన్ని రోజులు ఆడపిల్లలకు ఐదువేల రూపాయలు డిపాజిట్ చేస్తా

కమ్మర్పల్లి ఏప్రిల్ (జనంసాక్షి)

సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామములో పుట్టిన ప్రతి ఆడపిల్లలకు సొంతంగా పోస్ట్ ఆఫీస్ లో 5000 రూపాయలు డిపాజిట్ చేస్తానన్నా హామీని శుక్రవారం రోజున పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని హాసకొత్తూరు గ్రామ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి సర్పంచ్ గా గెలిచిన నుండి నిన్నటి వరకు గ్రామంలో పుట్టిన నాలుగురు ఆడపిల్లలకీ పోస్ట్ ఆఫీస్ లో 5000 రూపాయలు డిపాజిట్ చేసిన బాండ్లను తల్లిదండ్రులకు అందజేశారు. తాను సర్పంచ్ గా పదవీకాలంలో ఉన్నన్ని రోజులు గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు తన సొంతంగా పోస్ట్ ఆఫీస్లో 5000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్లను తల్లిదండ్రులకు అందజేస్తానని ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని తుచా తప్పకుండా అనుసరిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని గుర్తుంచుకొని గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు తన సొంతంగా 5000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం చాలా గొప్ప విషయమని సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి ని మిగతా సర్పంచ్లందరూ కూడా ఆదర్శంగా తీసుకొని తమ తమ గ్రామాలలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచాతప్పకుండా ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు మేనమామ కానుకగా నలిమెల రేవతి గంగారెడ్డి ఐదు వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయనకు ఆడపిల్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్,మెడికల్ ఆఫీసర్స్ స్పందన, హెచ్ఈఓ సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు కనక నర్సయ్య, కుందేటి శ్రీనివాస్, పెద్ది సృజన్,జుంబరత్ అశోక్, గంగాధర్, రాణి,చెరుకు జమున,కుందేటి పుష్ప, పసుల గంగుబాయి,ఏఎన్ఎం లు సుజాత, మమత గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెడ్డు రమేష్,శ్రీకాంత్,రాజేష్,రాజేశ్వర్ గ్రామ ప్రజలు శ్రీధర్,చిరంజీవి,నరేష్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

కరీంనగర్ జిల్లా రైతాంగం అన్ని విధాలుగా దోపిడీకి గురవుతున్నదని, ఈ దోపిడీకి వ్యతిరేకంగా సంఘటిత సమరశీల పోరాటాలు నిర్వహించి రైతులకు అండగా నిలుస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి తెలిపారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 23, 24, 25 తేదీలలో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలకు కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన 15 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికపై చర్చ సందర్భంగా మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడారు.జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యమ నిర్మాణంపై ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో అన్నదాతల సమస్యలపై నికరమైన, సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భూ సమస్యలు, వరి కొనుగోలు కేంద్రాల సమస్యలు, సాగునీటి కొరత, పంటల బీమా, రైతు భరోసా, గిట్టుబాటు ధరలు, పెన్షన్లు, హెల్త్ కార్డులు, బ్యాంకు రుణాలు, నకిలీ ఎరువులు మరియు పురుగుమందుల వంటి సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఈ మహాసభల్లో జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శులు చెలుపురి రాములు, కె. అరుణ, శీలం అశోక్, జె. జనార్దన్ రెడ్డి, కోశాధికారి బాసిర సంపత్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కాల్వ సురేష్, తిప్పరబోయిన శ్రీకాంత్, సంజీవరెడ్డి రమేష్, తిరుపతి రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ పొందుతున్న హోం గార్డుకు ఆత్మీయ వీడ్కోలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**

అదనపు డీసీపీ (అడ్మిన్) కార్యాలయంలో పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా హోంగార్డ్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎం.డి.షరీఫుద్దీన్, హోంగార్డ్ నంబర్-241, గోదావరిఖని సబ్ యూనిట్‌లో విధులు నిర్వహించిన సందర్భంగా ఆయనకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,హోం గార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, ఆర్ఐ (అడ్మిన్) శేఖర్,ఆర్ఐ మల్లేశం (ఎంటిఓ)తదితరులు పాల్గొన్నారు.



## గంభీరావుపేట ఉమ్మడి మండల జర్నలిస్టుల ఫోరం

### అధ్యక్షులుగా అరిగే రమేష్,, ప్రధాన కార్యదర్శిగా "పల్లె శ్రీనివాస్"

**గంభీరావుపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి);**

గంభీరావుపేట మండలం ఉమ్మడి జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులుగా అరిగే రమేష్ ను యు డబ్ల్యూ జె ఐ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఫోరం సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకన్నారు. అధ్యక్షులుగా అరిగే రమేష్, గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ,సలహాదారుగా గాదంశెట్టి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జీన్స్ రమేష్, నరేష్ చారి, గుడికాడి శ్రీకాంత్‌కార్యదర్శిగా సిరిపురం. ఆంజనేయులు, కోశాధికారి: అర్జున్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నరేష్ చారి, బోయ లక్ష్మణ్, కూడెల్లి భారత్, బ్రహ్మచారి, కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి ఆంజనేయులు, వీరబత్తిని మల్లేశం,.మహమ్మద్ షబ్బీర్,గణేష్మహేష్ పరుచూరి,ఓన్నాల మహేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన, ప్రెస్ మిత్రులకు ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామని మరియు జర్నలిస్టుల సమస్యలపై కూడా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు అధ్యక్షులు అబ్దుల్ రహీం, టీజేయూ అధ్యక్షులు జీన్స్ రమేష్ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు





## ఆర్టీసీ సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఐఎఫ్‌టీయు నిరసన

### ❑ ఆత్మహత్యలు కాదు పోరాడి సాధించుకుందాం.. ❑ కార్మిక వర్గానికి కృష్ణ. పిలుపు..

**గోదావరిఖని, జనంసాక్షి :**

ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండు రోజులు పూర్తి చేసుకున్నది. మూడవ రోజుకు చేరుకోనున్నది అయితే సమ్మె విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కానీ సంబంధిత ఆర్టీసీ సంస్థ యాజమాన్యం కానీ కనీస స్థాయిలో కూడా స్పందించిన దాఖలాలు లేవు. ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా బాధ్యతరాహిత్యం గా వ్యవహరిస్తుందనీ. వెంటనే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ×గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరాకరణ వైఖరిని కలిగి ఉన్నదనీ. ప్రజా శ్రేయస్సు రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని సమ్మెలో ఉన్న కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకత్వాన్ని చర్చకు ఆహ్వానించి కార్మికుల డిమాండ్ల పరిష్కారం దిశగా ఆలోచించే స్థితిలో ప్రభుత్వ ఉన్నట్లు గా కనపడడం లేదన్నారు. సమ్మె ప్రారంభమైన రెండవ రోజునే తమ డిమాండ్ల పరిష్కారం కోసం వరంగల్ జిల్లా నర్సంపేటలో ఒక డ్రైవరు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఖమ్మం కు చెందిన భద్రాచలం డిపో డ్రైవరు గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐ ఎఫ్ టీ యు డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను చేయాలని లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐ కృష్ణ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఐ రాజేశం,ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య,ఎడ్ల రవికుమార్,ఎస్ ప్రసాద్, పోగుల శేఖర్,ప్రభాకర్, ఆర్టీసీ కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు నాగరాజు, మాతంగి తిరుపతి, సిరికొండ రమేష్ ,ఎస్ఎస్ కుమార్, ఆంజనేయులు, రాయలింగు, రంగన్న, రమేష్, సామెల్ ,ఏవి స్వామి, వెంకటస్వామి. తదితరులు పాల్గొన్నారు.




## ఆంజనేయ స్వామికి వెండి గదా కానుక

**మల్యాల ఏప్రిల్ 24 (జనం సాక్షి)**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి దర్శించుకుని 453 గ్రాముల వెండి గదను,(రూ1,38,000) కానుకను స్వామి వారికి సమర్పించారు.అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, ముఖ్య అర్చకులు రాము, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### కార్మికులకు మద్దతు తెలిపిన బి,ఆర్,ఎస్, పార్టీ శ్రేణులు

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీ లను వెంటనే నెరవేర్చాలని బి,ఆర్,ఎస్, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి లు డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా నర్సాపేట ఆర్టీసీ బస్టాండ్ లో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మృతి చెందడం పట్ల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్‌లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.



# కరీంనగర్ మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికలపై సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర ఆరోపణలు

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 24 ( జనం సాక్షి)
కరీంనగర్ నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల నిర్వహణపై మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ పార్టీ రాజ్యాంగం, మున్సిపల్ చట్టాలను పక్కనబెట్టి ఎన్నికలను గోప్యంగా నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు.నగరంలో ప్రజల ఓట్లతో ఎన్నికైన 66 మంది కార్పొరేటర్లను పూర్తిగా పక్కనబెట్టి కో-ఆప్షన్ ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్యానికి అవమానమని ఆయన అన్నారు. మున్సిపల్ చట్టంలోని ప్రొసీజర్ ప్రకారం అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించిన తర్వాత స్క్రూటినీ చేసి, అభ్యర్థుల వివరాలను అధికారికంగా ప్రకటించాల్సి ఉన్నప్పటికీ, కరీంనగర్‌లో ఆ విధానాన్ని పాటించలేదని విమర్శించారు.ఎవరు పోటీ చేస్తున్నారు వారి అర్హతలు ఏమిటి కేసులు ఉన్నాయా? ఓటు హక్కు ఉందా? వంటి కీలక సమాచారం కార్పొరేటర్లకు, ప్రజలకు తెలియకుండా ఉంచడం అన్యాయమని పేర్కొన్నారు. కేవలం పత్రికల ద్వారా మాత్రమే 46 మంది పోటీ చేస్తున్నారనే సమాచారం తెలిసిందని, అధికారిక వివరాలు ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ ప్రక్రియను ఎద్దేవా చేస్తూ, "ఇది కౌన్సిల్ ఎన్నికలా? లేక బీజేపీ పార్టీ అంతర్గత ఎన్నికలా?" అని ప్రశ్నించారు. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా హుటాహుటిన ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.



ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండీ సంజయ్ కుమార్‌పై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మకం కల్పించి ఓట్లు కోరిన వారు, ఇప్పుడు ప్రజలకు తెలియకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైనదా అని ప్రశ్నించారు.
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అర్హతలేని అభ్యర్థుల కారణంగా ఎన్నికలు వాయిదా వేసిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, అక్కడ అమలు చేసిన చట్టం కరీంనగర్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ యాక్ట్-2019 ప్రకారం ప్రాతినిధ్యం లేని వర్గాలకు అవకాశం కల్పించాల్సిన నిబంధనలను కూడా పక్కన పెట్టారని ఆరోపించారు.పూర్తి అభ్యర్థుల జాబితాను విడుదల చేయడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించిన ఆయన, లోపాలు బయటపడతాయనే భయమే కారణమా అని సవాల్ విసిరారు. కార్పొరేటర్లకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచినట్టేనన్నారు.
అర్హతలేని వ్యక్తులను కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించడంలో వెనుకాడబోమని హెచ్చరించిన ఆయన, మెజారిటీ ఉన్నప్పటికీ చట్టబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.
చివరగా, వెంటనే పూర్తి వివరాలను బహిర్గతం చేసి రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమానికి సిద్ధమని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌ల పనితీరుపై కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజల్లో మున్సిపల్ వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటుందని అన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### లేదంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తాం:వామపక్ష పార్టీల డిమాండ్

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 24 (జనంసాక్షి):**
ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ, సిపిఐఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐఎంఎల్ మాస్ లైన్, బి ఎల్ పి, ఎం.సిపిఐ,ఆర్ఎస్పి, జమాతే ఇస్లామి హింద్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఖీఅనీ ప్రభుత్వంలో విలీనం చేయకపోగా, గత ప్రభుత్వంలో కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించడం లేదని నూతన వేతన సవరణ చేయాల్సి ఉన్న కాలయాపన చేయడం సమంజసం కాదని అదేవిధంగా ఆర్టీసీలో కొత్తగా వస్తున్న బ్యాటరీ బస్సులను ప్రైవేట్ రంగాలకు అప్పజెప్పకుండా ప్రభుత్వమే నడపాలని డిమాండ్తో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు వామపక్ష పార్టీల పూర్తి మద్దతు ఉంటుందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు నిర్ణయించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యతుందని కాబట్టి వెంటనే ఆర్టీసీ కార్మిక నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని, లేనిచో ఆర్టీసీ సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు శ్రీనివాస్, సంజీవ్, వామపక్షపార్టీల నాయకులు వై.ఓమయ్య, ఏ రమేష్ బాబు, పెద్ది వెంకటరాములు, ఆకుల పాపయ్య, వరదయ్య, నరేందర్, ఎం సుధాకర్, దండి.వెంకట్, శ్రీనివాస్, రాములు, అనిల్, హుస్సేన్, కోయిడి నర్సింలు, రఘురాం, ఫిరోజ్ అలీ, సురేష్, గణేష్ మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పకుండా ఇప్పించాలి డాక్టర్ ఉమాకాంత్

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం పెద్ద కొడప్గల్ సర్పంచ్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాకాంత్ మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో అవసరమని అన్నారు. శుక్రవారం సుమారు 10 మంది బాలికలు టీకాలు తీసుకున్నట్లు తెలిపారు. 14 ఏళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వయస్సు కలిగిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు, ఫార్మసిస్ట్ అనిత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు కార్విన్ అగ్రిటెక్ వారి సన్మానం

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 24 (జనం సాక్షి)**



నాణ్యమైన పసుపు పంట రైతుకు మంచి ఆదాయం ఇవ్వగలిగే ముఖ్యమైన పంటల్లో ఒకటి. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఔషధ గుణాలు కలిగి ఉండటం వల్ల మార్కెట్లో ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది.అందువల్ల సరైన పద్ధతుల్లో పసుపు సాగు చేస్తే అధిక దిగుబడి తో పాటు మంచి లాభాలు పొందవచ్చు.మెండోరా గ్రామంలో కార్విన్ అగ్రి సైన్స్ కంపెనీ వారి ఉత్పత్తులు వాడి అధిక దిగుబడులు పొందిన రైతన్నలకు కంపెనీ ప్రతినిధులు దోంది రమణ శాలువాతో మెమొంటోలతో ఘనంగా సన్మానించినారు.కార్విన్ కంపెనీ వారి సాయిల్ పవర్ కిట్ వాడి అధిక దిగుబడులు తీసిన అల్లూరి గంగారెడ్డి, తుమ్మల గంగాధర్ రెడ్డి, ఏనుగు లింగారెడ్డి, నూతపల్లి లింగారెడ్డి, కొప్పుల ముత్యంరెడ్డి, భూక్య సంతోష్, ఏనుగు శంకర్ రెడ్డి, శ్రీనివాస్, బడాల సాయి రెడ్డిలు మాట్లాడుతూ పసుపు నాణ్యత కొమ్ము ఊరడం మంచి కురుకుమిన్ శాతం పెరగడం దుంప కుళ్ళు నివారణ తదితర విషయాలపై వాళ్ళ అభిప్రాయాలు ఈ కార్యక్రమంలో పంచు కుంటూ ఇంత మంచి ఉత్పత్తులను అందించిన కార్విన్ కంపెనీ వారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం రైతు డిపో కృష్ణవంశీ అధ్యక్షతన కార్వింగ్ కంపెనీ ప్రతినిధి దోంది రమణ, నవీన్, ఆసిఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి

### ○140వ మేడే పిలుపు ○శుక్రవారం శ్రద్ధానంద్ గంజ్ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ హమాలి వర్కర్స్

**నిజామాబాద్ ఏప్రిల్ 24 (జనంసాక్షి):**
యూనియన్ (ఐఎఫ్టియు)ఆధ్వర్యంలో హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం మోహన్ మేడే పోస్టర్ ఆవిష్కరణ, కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 1886 సంవత్సరము క్రితం ఎనిమిది గంటల పని విధానానికి పోరాటాలు చేసి చికాగో నగరంలో జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు మరణించడం జరిగింది. అమరులైన చికాగో కార్మిక వర్గానికి విప్లవ జోహార్లు మేడే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం సాధించుకోవడం, దానిని నేటికీ కార్మిక వర్గం అనుభవిస్తున్న క్రమంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 12 గంటల పని విధానం అమలుకు ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వడం అయినది.. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరుగుబాటు ఐక్యంగా కొనసాగించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు, ఆటో కార్మికులు, రిక్షా కార్మికులందరికి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చెయ్యాలని ఆయన అన్నారు.ఈ మేడే స్ఫూర్తితో మేడేను జరుపుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లేష్.దాసు. అన్వర్. శ్రీనివాస్. అంజయ్య. రసూల్. రఘు. రమేష్. అకలాక్. పీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సమ్మెపై జనసేన స్పందన - డ్రైవర్ మృతిపై సంతాపం, పరిష్కారానికి పిలుపు

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు జనసేన పార్టీ సంఘీభావం ప్రకటించింది. సమ్మె సమయంలో వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ఆత్మాహుతి ఘటనపై పార్టీ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సంఘటనను అత్యంత దుర దృష్టకరంగా పేర్కొంటూ, మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి విడుదల చేసిన ప్రకటనలో, కోలా శంకర్ గౌడ్ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి విషాద ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా ఉద్యోగులు మరియు ప్రభుత్వం కలిసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, రాష్ట్రంలో కొనసాగుతున్న సమ్మెను వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమ్మె కారణంగా సాధారణ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చురుకైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బాధ్యత తీసుకుని సమస్యను చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసు కుంటూనే, ప్రజలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని



పేర్కొన్నారు.మొత్తానికి, సమ్మెకు శాంతియుత పరిష్కారం కనుగొని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ పిలుపునిచ్చింది

# రాయికల్ మండల ,పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలు

## కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు - రాయికల్‌లో బి.ఆర్.యస్ శ్రేణుల ఘనంగా సంబరాలు.



**రాయికల్, ఏప్రిల్ 24 జనంసాక్షి:** శ్రీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై గౌరవ హైకోర్టు వెలువరించిన సానుకూల తీర్పును స్వాగతిస్తూ, ఈ రోజు (శుక్రవారం) ఉదయం 9 గంటలకు రాయికల్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.

**కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం :**

కాళేశ్వరం ప్రాజెక్టు రూపశిల్పి, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు గారి చిత్రపటానికి పార్టీ శ్రేణులు పాలతో అభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.నాయకుల ప్రసంగం: ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ తీర్పు తెలంగాణ ప్రజల విజయమని, ప్రాజెక్టుపై జరిగిన అసత్య ప్రచారాలకు హైకోర్టు తీర్పుతో చెక్ పడిందని పేర్కొన్నారు. కేసీఆర్ గారి దూరదృష్టి వల్లనే కోట్లాది ఎకరాలకు సాగునీరు అందుతోందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయికల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య -శ్రీధర్, బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్,మ్యాకల రమేష్ కొయ్యడి మహిపాల్,ఎద్దండి దివాకర్,వల్లకొండ మహేష్, బత్తిని నాగరాజు,ఒఖీ మణికంఠ,పొట్టవతిని శ్రీధర్, కొక్కుల రంజిత్, మండల , పట్టణ స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించండి : ఆర్జీ త్రీ, జి యం




**రామగిరి జనంసాక్షి:** ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. రామగుండం-3 ఏరియా లోని గనులు, విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 2025 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 150 మస్టర్ల కంటే తక్కువ, ఈ సంవత్సరం జనవరి నుండి మార్చి 31 వరకు 50 పనిదినాలు (మస్టర్లు) కూడా చేయని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సిఎన్ సీఓఏ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు .గైర్హాజరు అవుతున్న 51 మంది ఉద్యోగులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు.30 మంది కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో విధుల్లో చేరాలని,ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతో పాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని, ఒక కుటుంబం లాగా అందరం కలిసి కట్టుగా విధులు నిర్వహిస్తూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరు కావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జియం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, జె.రాజశేఖర్, సిహెచ్పీ డిజియం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆదినారాయణ, డివై పియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓలు పి.రాజేశం, రవిచంద్ర, తోపాటు సంక్షేమ అధికారులు , పిట్ సెక్రెటరీలు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్వయంపాలనకు పునాది పంచాయతీరాజ్ వ్యవస్థ
## ఏం.పీ.ఓ సమ్మిరెడ్డి, సర్పంచ్ ప్రతిమ






**రామగిరి జనంసాక్షి:** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామీణ స్వయంపాలనకు పునాది అయిన పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను మనం మరోసారి స్మరించుకోవాలని రామగిరి ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, , సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీ రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం గ్రామ సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులందరూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, శుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థలతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాలలో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం, అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్ననీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,ఏం.ఎల్.హెచ్.పీ కర్రావుల నవ్య,ఏ.ఎన్.ఎమ్ మన్నాల రాణి, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, ఆశావర్కర్లు మేడ స్వరూప,గడ్డం సునీత పాల్గొన్నారు.



## దూర్షెడ్‌లో విరాట్ హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 24 ( జనంసాక్షి)** బొమ్మకల్ ఉప మండలం ఆధ్వర్యంలో దూర్షెడ్ గ్రామంలో విరాట్ హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం అనేది కేవలం ఒక మతం కాదని, అది సంపూర్ణ జీవన విధానమని తెలిపారు. భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం సత్యం, ధర్మం వంటి విలువలను ఆచరించడం ఎంతో అవసరమని, పంచ పరివర్తనల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. వక్తలు హిందూ ధర్మ పరిరక్షణ, ఐక్యత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాల్గొన్న వారికి భోజన వసతి కల్పించారు. ఈ సమ్మేళనంలో హిందూ సమ్మేళనం అధ్యక్షులు కోరుకంటి వేణు మాధవరావు, ప్రధాన వక్త నిరంజనా చారి తదితరులు పాల్గొన్నారు. బొమ్మకల్, దూర్షెడ్, నల్లగుంటపల్లి, గోపాలపురం,మొగుదుంపూర్, ఇరుకుల్ల, చేగుర్తి గ్రామాలకు చెందిన హిందూ బంధువులు భారీగా హాజరయ్యారు.



## దుబాయ్ లో ఖాసీంపేట వాసి మృతి

### - ఖాసీంపేట కి చేరుకున్న శ్రీనివాస్ మృతదేహం



**గన్నేరువరం, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామానికి చెందిన వేదిర శ్రీనివాస్ ఈనెల 18న అనారోగ్యంతో మృతి చెందగా గురువారం దుబాయ్ నుండి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు రాత్రి 8 గంటలకు శ్రీనివాస్ మృతదేహం చేరుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి ఉచిత అంబులెన్స్ లో తన స్వగ్రామం ఖాసీంపేట చేరుకొని శుక్రవారం ఉదయం అంత్యక్రియలు పూర్తి చేశారు. భర్త మృతదేహం ఇంటికి చేరుకోగా భార్య, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. శ్రీనివాస్ మృతదేహం రావడానికి కృషి చేసిన గంగుల మురళీధర్ రెడ్డి కి గల్ఫ్ బాధితుల పక్షాన రుణపడి ఉంటామని తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భూత్కూరి కాంతా అన్నారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలుసుకుంటే కచ్చితంగా గల్ఫ్ సమస్యలు తీరుతాయని, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాస్‌కు భార్య ఒక కూతురు, తల్లి ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కు అయినటువంటి శ్రీనివాసు కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శ్రీనివాస్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే ఐదు లక్షల రూపాయలు శ్రీనివాస్ కుటుంబానికి అందజేయాలని జంగపల్లి గ్రామ ఉప సర్పంచ్ మాంకాళి ప్రభాకర్ కోరారు.

## ఆర్టీసీ కార్మికులకు హామీలను అమలు చేయాలి..

### గన్నేరువరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న

**గన్నేరువరం, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని గన్నేరువరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఒకవైపు క్యాబినెట్ సమావేశం జరుగుతుండగా, మరోవైపు నర్సంపేటలో శంకర్ గౌడ్ అనే ఆర్టీసీ కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు.శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని గంప వెంకన్న కోరారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను రెచ్చగొడుతోందని గంప వెంకన్న ఆరోపించారు. డ్రైవర్లు, కండక్టర్లు స్థానంలో ఇతరులను పెట్టి బస్సు సర్వీసులు నడపాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. రేపటి నుంచి కాంగ్రెస్ కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులకు ఏం జరిగినా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని గంప వెంకన్న హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాదుగుల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు, నాయకులు గుడెల్లి తిరుపతి, బద్దం తిరుపతి రెడ్డి, న్యాత సుధాకర్,కొట్టే భూమయ్య, బూర శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన గుర్తింపు, ప్రాతినిధ్యసంఘాలు

## టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** సింగరేణిలో కార్మిక వర్గాన్ని మోసం చేయడమే లక్ష్యంగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అమలు చేయలేని అబద్ధపు హామీలే లక్ష్యంగా మభ్యపెట్టి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచిన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి ఈ రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేశారని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గని ఆవరణలో ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ 39 హామీలు, ఏఐటియుసి 46హామీలు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఇచ్చాయని ప్రధానంగా నెలకు మూడు మెడికల్ బోర్డులు 100శాతం ఇన్‌వాలీడేషన్ చేసి వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని, 250 గజాల ఇంటి స్థలం 30 లక్షల వడ్డీ లేని రుణాన్ని అలవెన్స్‌లపై ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామన్నారు. ఇలా పలు రకాల హామీలను ఇవ్వడమే కాకుండా సింగరేణి 25 వేల కోట్ల బకాయిలను ఒకే దఫా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయలేదన్నారు. ఈ 28 నెలల కాలంలోనే 57 వేల కోట్ల బకాయిల రాష్ట్ర ప్రభుత్వం పేరుకుపోయే విధంగా ప్రవర్తించిన నిమ్మకు నీరెత్తినట్టు ఉండడమే కాకుండా నియామకాలను గత సంవత్సరం పైగా నిలిపివేసిన ఆందోళన నిర్వహించాల్సిన బాధ్యతను సంఘాలు అటువంటి ప్రయత్నమే చేయలేదన్నారు. సంస్థలో అదనపు కార్మికులు ఉన్నారని అబద్ధపు ప్రచారాలతో రాష్ట్ర ప్రభుత్వం కారణంగా నియామకాలను రద్దు చేసే ప్రక్రియ చేపడుతుందని, 400 మంది ఇన్‌వాలీడేషన్ డిపెండెంట్లు 18 నెలలుగా ఉద్యోగాలకు తీసుకోకుండా పరిస్థితికి నెట్టివేయబడ్డారని అన్నారు. కనీస 100 మస్టర్లను, 150 మస్టర్లకు మరియు 200 మస్టర్లకు పెంచి యాజమాన్యం ఆ కార్మికులను ఆందోళనలకు గురిచేస్తున్న మాట్లాడట్లేదని వేజ్ బోర్డు కాలపరిమితి సమీపిస్తున్న 12వ రోజు కమిటీ ప్రయత్నానికి కూడా ప్రయత్నించకపోవడం సమస్యని ఏమని గత రెండు సంవత్సరాలుగా జీతాలు కొరకు బ్యాంకుల చుట్టూ అప్పులకు తిరగాల్సిన పరిస్థితి సంస్థకు దాపరించిందన్నారు. ప్రతి నెల 1100 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు రావలసిన బకాయిలను చెల్లించడం లేదని దీని వలన స్పేర్ పార్ట్స్ కొనలేని పరిస్థితి, పనిముట్లు కొనలేని పరిస్థితుల్లో యాజమాన్యం ఇబ్బందుల్ని ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్మిక వర్గం సమయత్నం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ విధానాలకు ఆకర్షితులైన సీనియర్ నాయకులు రాజయ్య ఆధ్వర్యంలో 50కి పైగా కార్మికులు కార్యకర్తలు యూనియన్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ కార్యదర్శి అబ్బు శ్రీనివాసరెడ్డి, పిట్ కార్యదర్శి వెంకటేష్, నాయకులు మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, బేతి రవితేజ, శ్రావణ్, శ్రీనివాస్, గంగాధర్, రాజారాం, శంకర్, బిక్షపతి, రాజయ్య, మల్లయ్య, నారాయణ, దినేష్, రవి, రాజు, అరవింద్, రంజిత్, రమేష్, జీవన్, నాగేష్, శ్రీధర్, రవి, రాము ,సంజీవ్, చాణక్య ,ప్రదీప్ ,రాకేష్, కన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి

## -ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 24 (జనంసాక్షి): యోగ చేయండి- ఆరోగ్యంగా ఉండాలని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జయశంకర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన యోగా కేంద్రాన్ని ఆయన జీఎం దంపతులు కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పని ఒత్తిడిని తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం కోసం సింగరేణి సంస్థ పలు ఏరియాల్లో యోగ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని అందులో భాగంగానే జయశంకర్ నగర్‌లో కాలనీ వాసుల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని మౌళిక సదుపాయాలతో స్వామి వివేకానందా యోగ మందిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం, యోగ చేయడం వలన ఏకాగ్రత, మానసిక, శారీరక ఆరోగ్యం కలిగి నిండు నూరేళ్ళు జీవించ వచ్చన్నారు. ఆరోగ్యవంతుడైన ఉద్యోగి కుటుంబానికి సంస్థకు సమాజానికి దోహదకారి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవిందర్, ఎస్‌ఓటుజియం మాలోత్ రాముడు, ఏజియం (పర్సనల్) అరవిందరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఐఈడి ఏజియం చంద్రశేఖర్, సివిల్ సీనియర్ ఎస్ఈ బాలరాజు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, సేవ మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగు ఉండదు..

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**

**పెద్దపల్లి ఏప్రిల్ 24(జనంసాక్షి)**

పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి మరియు పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్దికుంట,నిట్టూరు, నిమ్మనపల్లి,పెద్దకల్వల,పెద్ద బొంకూర్, కొత్తపల్లి, మూలసాల, భోజన్నపేట, మారేడుగొండ మరియు గుర్రంపల్లి గ్రామాల్లో శుక్రవారం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లు అధికారంలో ఉండగా 40 కిలోల బస్తాకు ఐదు కిలోల నుంచి పది కిలోల వరకు తరుగు పేర వరి ధాన్యం కటింగ్ చేసి రైతులను నిలువునా ముంచారనీ అన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అయిదు పసలు వరి పండితే ఎక్కడ కూడా గింజ కటింగ్ జరగలేదని వడ్లు తడిసిన, మొలకలు వచ్చిన, రంగు మారిన రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం అమ్మించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లు పెట్టిన రైతులకు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా వరి ధాన్యమును కటింగ్ చేయకుండా సీడు దాన్యమును ఎక్కువ ధర పెట్టి కొనడంతో పాటు అన్ని ఖర్చులు సీడ్ కంపెనీ వారే భరిస్తున్నారని దానికి కారణం సీఎం రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కెసిఆర్ ఈ రాష్ట్రంలో విద్యుత్ కోత ఉందని తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని, ఎక్కడ విద్యుత్ కోత ఉందో కెసిఆర్ ఏ చెప్పాలని ఇది ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సింగిల్విండో సీసీలు,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల మూడవ రోజు నిరవధిక సమ్మె..

**కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి**

**ఆర్మూర్, ఏప్రిల్ 24 ( జనంసాక్షి):**

తెలంగాణ ఆర్టీసీ జేఏసీ పిలుపుమేరకు ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా మూడవ రోజు నల్ల బ్యాడ్జిలతో ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి ఆర్టీసీ కార్మికులు సంతాపం ప్రకటించారు.ఆర్మూర్ డిపో నుండి బస్సులు రాకుండా కార్మికులు డిపో ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్టీసీ కార్మికులు డిపో నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా ఏసిపి కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.అదనపు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆర్టీసీ కార్మికుల ఆందోళన చేపట్టారు.సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్టిసి కార్మికులు అందజేశారు.

**ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం..**

పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన మూడవ రోజు సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,టిడిపి జిల్లా కన్వీనర్ దేగం యాదగౌడ్,ఐఎఫ్టియు నాయకుడు దాసు సంఘీభావం తెలిపారు.ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుని వారు ఖండించారు.ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడం బాధాకరమన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, ప్రతిపక్ష నాయకులు ఉన్నారు.



## 'స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్' శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఓటుజీఎం

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 24 (జనంసాక్షి): గోదావరిఖని విఠలనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంటు ట్రైనింగ్ కేంద్రాన్ని ఎస్‌ఓటుజీఎం మాలోత్ రాముడు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ప్రభావిత ప్రాంత మహిళలు వివిధ వృత్తుల పట్ల నైపుణ్యం పెంపొందించడానికి చేపడుతున్న వివిధ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 'ఆర్.పిడిఎస్.సి.ఆర్.ఎ.పి' ఆధ్వర్యంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ అండ్ పిహెచ్ కమిట్మెంట్ నిధుల ద్వార వీర్లపల్లి, విట్టల్‌నగర్, రమేష్‌నగర్, సెవెన్ ఎల్‌ఈపి పరిసర ప్రాంత మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విట్టల్‌నగర్ ఏరియాలో బ్యూటిషియన్ శిక్షణ శిబిరాన్ని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబము తద్వారా సమాజము బలపడుతుందన్నారు. అందుకని ప్రతి మహిళ వివిధ వృత్తి శిక్షణలో నైపుణ్యం సాధించి తమ కాళ్ళ మీద తాము నిలబడి ఆర్థిక పరిపుష్టి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఆర్జీ-2 అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఎన్విరాన్మెంట్ అధికారి వేణు, స్థానిక కార్పోరేటర్ చుక్కల శ్రీనివాస్ లావణ్య, శిక్షకురాలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.జి.1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబంధించి పలు విషయాలపై సంక్షేమాదికారులతో సమీక్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :** ఆర్జీ.1 ఏరియాలోని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిపిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్, కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై అన్ని గనుల సంక్షేమాదికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్సనల్ అధికారులు, సంక్షేమాదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడము జరిగినది. ఈ సమీక్షా సమావేశంలో ఆర్.జి 1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల గురించి చర్చించటం జరిగింది. పదవీ విరమణ పొందుతున్న కార్మికులకు అందాల్సిన గ్రాట్యుటీ, పింఛను, ఇతర సెటిల్‌మెంట్లను ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయడం. బీమా, రక్షణ గనుల్లో పనిచేసే కార్మికులకు వర్తించే ప్రమాద బీమా పథకాలపై అవగాహన కల్పించడం, క్లెయిమ్ల పరిష్కారం, కార్మికులు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు సంస్థ అందించే వడ్డీ లేని రుణాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించడం., అనారోగ్యం లేదా ఇతర కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన వారి వారసులకు అందించే కారుణ్య నియామకాల పెన్షన్ సంబంధిత సమస్యలు మరియు ట్రాన్స్ ఫర్, విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు, హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాలికలు, సి.ఎం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబందించిన విషయాలు ఉద్యోగులకు యొక్క సంక్షేమ సదుపాయాలు ఈ సమావేశంలో చర్చించటం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ పి.ఓలు శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్. సంక్షేమ అధికారులు గణేశ్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ ఎస్ఐ ఆర్,మ్యాపింగ్‌కు సహకరించాలి

### తహసిల్దార్ బషీరుద్దీన్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి)** ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ ఐ ఆర్ లో మ్యాపింగ్ చేసుకునేలా అందరు సహకరించవలసినదిగా తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ కోరారు. ఓటర్ మ్యాపింగ్ పూర్తి స్థాయిలో చేయుటకు సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల మండల ప్రాథమిక పాఠశాల నందు తేది:25న, 27 రోజులలో సంబంధిత బూత్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడము జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగము చేసుకోవలసినదిగా కోరారు. 2002 లో ఓటు హక్కు కలిగి ఉన్న వారి పేర్లుతో ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేసుకోవాల్సి ఉందని, 2002 లో ఓటు లేని వారు వారి తల్లితండ్రుల ఓట్ల తో మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ మండలంలో ఇప్పటికి వరకు 70 శాతం ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పూర్తి అయినట్లు వెల్లడించారు. మిగిలిన ఓటర్ల కుడా మ్యాపింగ్ ను ఈ నెలఖరులోగా పూర్తి చేసుకునెందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ,బూత్ లెవెల్ అధికారులు పైన పేర్కొన్న ప్రదేశాలలో అందుబాటులో ఉండి 2002 ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటర్లను మ్యాపింగ్ చేసి వివరాలను నమోదు చేయాలని సూచించారు.

## ప్రొటెక్షన్ ఆఫ్ లిగల్ అండ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శిగా హరీష్

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మారుపాక హరీష్ శుక్రవారం ప్రొటెక్షన్ ఆఫ్ లిగల్ అండ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంబేద్కర్ వాదనను వినిపిస్తూ, పూలే అంబేద్కర్ వాదులను ఏకం చేస్తూ, మహనీయుల ఆశయసాధన కోసం పనిచేస్తున్న హరీష్ మహాత్మా పూలే అంబేద్కర్ రైట్స్ ఫోరంని స్థాపించి సమ సమాజ స్థాపన కోసం పనిచేస్తున్నారు. దీనిని గమనించి మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన ఆర్కే ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ యాజమాన్యం స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీగా నియమించారు. నియమాక పత్రం అందుకున్న హరిష్ పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గ్రామంలోని మిత్రులు, ప్రజా ప్రతినిధులు హరీష్‌కి అభినందనలు తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### తహాశీల్దార్ సుజాత



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వరి ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయాలని మండల తహాశీల్దార్ సుజాతను గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, పంచాయతీ పాలకవర్గం కోరగానే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకుంటామన్నారు. పై అధికారుల దృష్టికి ఇట్టి విషయాన్ని తీసువెళ్ళతానని తహాశీల్దార్, సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు గ్రామ రైతులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్‌ను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ పొన్నాల మణెమ్మ, పాలకవర్గ వార్డు సభ్యులు, గ్రామ యువకులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బిల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అందె చంద్రయ్యలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి 5వేల నగదును అందజేసిన తహసీల్దార్ రమేష్



**చిగురుమామిడి ఏప్రిల్ 24 (జనంసాక్షి):** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన వారిని మండల తాహాశీల్దార్ రమేష్ కళాశాలలో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించా లని సూచించారు. అనంతరం ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 465మార్కులు సాధించిన సురుగూరి కీర్తనకు 5000రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు కళాశాలలోనే 470కి గాను 465వచ్చాయని తెలిపారు. అలాగే ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే అత్యుత్తమ ఫలితాలు సాధించామని రాబోయే విద్యా సంవత్సరంలో ఇంకా ఎక్కువ ఫలితాలు సాధిస్తామని తెలిపారు అదేవిధంగా 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు ప్రైవేటు కళాశాలకు వెళ్లకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఉచిత విద్య, భోజనం సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి జయప్రద మాట్లాడుతూ



విద్యార్థులు ట్రెండు ని ఫాలో కాకుండా ట్రెండును సెట్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 2027 జనగణన సెల్ఫ్ ఎన్యూమరేషన్ సద్వినియోగం చేసుకోండి

### తహాశీల్దార్ సుజాత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఉద్యోగులకు మేలో ప్రారంభమయ్యే సెన్సెస్ ఇంటింటి సర్వే పై మూడు రోజుల శిక్షణ ప్రారంభమైంది. ఈ శిక్షణలో తహాశీల్దార్ సుజాత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా డిజిటాల్ ఇంటింటి జనగణన సెన్సెస్ ప్రారంభమవుతుందని పది సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. 2011 లో నిర్వహించడం జరిగిందని, 2021లో జరుగాల్సి ఉండగా కోవిడ్ కారణంగా ఆగిపోయిందన్నారు. ఇప్పుడు 2027 జనగణన దేశంలో డిజిటలైజ్డ్ సెన్సెస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇది మొదటి సెన్సెస్ అన్నారు. ఏప్రిల్ 26 నుండి జూన్ 9 వరకు కొనసాగుతుందన్నారు. ఉద్యోగస్తులు ఎవరైనా ఏప్రిల్ 26 నుండి జూన్ 10 వరకు అందుబాటులో లేనివారు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మన మండలంలో 101 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, 75 మంది ఎన్యూమలేటర్స్, 12 మంది సూపర్వైజర్‌లను నియమించడం జరిగిందని మే 10 నుండి ఇంటి గణన ప్రారంభమవుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణహరి, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



## భీమన్న సేవలో డీజీపీ

**వేములవాడ, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం ఐపీఎస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న ఆయన కు పోలీస్ బృందం గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత స్వామివారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు. ఈకార్యక్రమంలో



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ సాధించేలా పనిచేయాలి

### రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంక్ సాధించేలా సిబ్బంది పని చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శానిటేషన్ విభాగంలో పని చేస్తున్న డ్రైవర్లు, పారిశుధ్య సిబ్బందితో శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వర్తించే సమయంలో రక్షణ కల్పించే తొడుగులు ధరించాలని అన్నారు.వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని అన్నారు.ఎండాకాలంలో సమయ మార్పుపై ఆలోచిస్తున్నామని అన్నారు. స్పెషల్ డ్రైవ్ లో అధికారులు ,శానిటేషన్ సిబ్బంది సమర్థంగా సేవలందిస్తున్నారని అభినందించారు. డ్రైవర్లు, డ్రైన్ క్లీనర్ లు , జవాన్లు చక్కగా పని చేస్తూ లక్షల రూపాయలు నగర పాలక సంస్థకు ఆదా చేస్తున్నారని అన్నారు.డ్రైవర్లు తమ వాహనాలను మంచి కండిషన్ లో శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంధన పొదుపు పాటించాలని అన్నారు.ప్రతి వాహనం నిత్యం కనీసం 250 ఇండ్లనుండి సేకరించడంతో పాటు రెండు సార్లు డంపింగ్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. చెత్త బండి వచ్చిందని ప్రజలను అప్రమత్తం చేయడానికి వాహనాల మైక్ లు పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్.ఇ. గురువీర, ఇ .ఇ . పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే హిందూ సమ్మేళనాల లక్ష్యం..

### హిందువులంతా సమైక్యంగా పోరాడాలి.. రాధాకృష్ణ శర్మ పంతులు..





**గంభీరావుపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి):**
హిందూ సమాజాన్ని జాగృతం చేసి, సమైక్యపరచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు గంభీరావుపేట మండలం లింగన్నపేట, హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు రాధా కృష్ణశర్మ పంతులు అధ్యక్షతన గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గ్రామంలో రంగనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశపతి ఆమోగ్ , వ్యాసోజుల రాధాకృష్ణ శర్మ దేశపతి సుదర్శన శర్మ హాజరై దాదాపు 1000 మందితో శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి, రంగనాయక ఫంక్షన్ హాల్ వరకు, భాజా భజంతులతో, జైశ్రీరామ్ నినాదాలతో లింగన్నపేట మార్మోగింది, రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమాలలో కోట్లాదిమంది హిందూ బంధువులు పాల్గొంటున్నారని అన్నారు. హిందువు అనేది ఒక మతం కాదు ఒక జాతి అని అన్నారు. సుమారు 50 దేశాలలో, లక్ష గ్రామాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శాఖలుగా ఏర్పడి హిందూ సమాజ జాగృతి, ఐక్యత చైతన్యం కోసం పనిచేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ కారణంగానే హిందుత్వంపై సమాజంలో గౌరవం పెరిగిందన్నారు. అలాగే పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు హిందువులు సంఘటితంగా ఐక్యతగా లేకపోవడం వలన స్వతంత్రత కోల్పోతున్నామని, నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమన్నారు.హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మత భావం స్వధర్మం పట్ల అంకితభావం సేవాగుణం వంటి వాటిని వికసింపచేసేందుకు హిందూ సమ్మేళనాలు దోహద పడతాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు హిందూ బంధువులు, వేద పండితులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,రాజకీయ నాయకులు, మహిళలు, పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలారా ఖబడ్దార్

**హుజూరాబాద్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**
హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. "కాంగ్రెస్ నేతలెవరినీ రోడ్లపై తిరగనీయబోం. అడుగుడుగునా అడ్డుకుంటాం. హుజూరాబాద్ లోని చెత్త కుప్పలను, చచ్చిపోయిన కుక్కలను, జంతువులను కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందర వేస్తాం. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం."అని అల్టిమేటం జారీ చేశారు. హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా ఆందోళన" కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..జాతీయ రహదారి పక్కన డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం దుర్మార్గం. చుట్టుపక్కలనున్న గ్రామాల పరిస్థితి ఏమిటి? హుజూరాబాద్ మున్సిపాలిటీ శివారులో డంపింగ్ యార్డును పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతారా?.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించిన వెంటనే మొట్ట మొదట వ్యతిరేకించిన వ్యక్తిని నేను. హుజూరాబాద్ లో పొరపాటున యార్డు ఏర్పాటైతే ఇక్కడి యువతకు పిల్లను ఇచ్చే పరిస్థితి కూడా లేదు. అనేక రోగాలొస్తాయి. మంచి నీళ్లు కూడా కాలుష్యమవుతాయి. ఇక్కడి ప్రజలు నిద్ర కూడా పోలేని దుస్థితి ఉంది. అందుకే డంపింగ్ యార్డును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అందుకోసం బీజేపీ పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తాం. లాఠీలు, కేసులకు, జైలుకు వెళ్లడానికి కూడా వెనుకాడబోం. హుజూరాబాద్ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మా ప్రాణాలను అడ్డుగా పెడతాం. ఒకవైపు ప్రజా పోరాటాలతోపాటు మరోవైపు న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. దీంతోపాటు మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ల ను సైతం ఆశ్రయిస్తాం. అతి త్వరలో రాష్ట్ర గవర్నర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తాం.కాంగ్రెస్ నేతలెవరినీ రోడ్లపై తిరగనీయబోం. అడుగుడుగునా అడ్డుకుంటాం. కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవకపోతే హుజూరాబాద్ లోని చెత్త కుప్పలను, చచ్చిపోయిన కుక్కలను, జంతువులను కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందర వేస్తాం. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం. హుజూరాబాద్ ప్రజలకు నేను చేసే విజ&ప్తి ఒక్కటే. బీజేపీ చిత్తశుద్ధితో ఉద్యమిస్తుంది. మా పోరాటాల్లో చిత్తశుద్ధి, నిజాయితీ ఉంది. హుజూరాబాద్ ప్రజలు, సంఘాల నేతలంతా బీజేపీ చేసే పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నా.



# కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల ఇబ్బందులు ?

### గంటల తరబడి నిరీక్షణ

**కరీంనగర్ టౌన్ , ఏప్రిల్ 24 ( జనంసాక్షి)**
కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా సమ్మెలో కొనసాగుతున్న నేపథ్యంలో బస్సుల రాకపోకలు గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో బస్టాండ్‌లో ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.సమ్మె ప్రభావంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టినప్పటికీ అవి పూర్తిస్థాయిలో ఫలితం ఇవ్వలేకపోతున్నాయి. కొద్ది బస్సులు మాత్రమే నడుస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర అవసరాల కోసం ప్రయాణించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రవాణా పరంగా కీలక కేంద్రంగా ఉన్న కరీంనగర్ నుంచి సుదూర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ప్రయాణికులు వెళ్లాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో బస్సుల కొరత మరింత సమస్యగా మారింది. బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రయాణికులు మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలని, బస్సులను యథావిధిగా నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మొత్తంగా ఆర్టీసీ సమ్మె ప్రభావంతో కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల కష్టాలు రోజురోజుకు పెరుగుతూ, ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.



# యువత శ్రమశక్తిని బయటకు తెస్తే భారత్ విశ్వ గురువుగా మారుతుంది

### మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు



**జగిత్యాల బ్యూరో ఏప్రిల్ 24 ( జనం సాక్షి)**
యువత శ్రమశక్తిని బయటకు తెస్తే భారత్ విశ్వ గురువుగా మారుతుందని మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అన్నారు. రాయికల్‌పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్ప్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా, 1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందగా వారికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సూచించారు.అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు, మాట్లాడుతూ..భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని,శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయంఉపాధి కోర్సులను అందిస్తున్నారని,యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని,చేతివృత్తులు,రైతుల శ్రమశక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని, దండయాత్రల వల్ల నష్టపోయామని,ఇప్పుడు మన శ్రమశక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు.గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్య క్రమాల ద్వారా ఉపాధి పొందాలని, చేతివృత్తులతో, శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతండబ్బులు చట్టపరంగా సేవా కార్య క్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని,వ్యక్తిగత బాధ్యత'గా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచిం చారు. యుద్ధాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాం గంలో భారతదేశ సౌభ్రాంతృత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు. పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు కంటే అసిస్టెంట్ డాక్టర్ గాబిరుదు ఇవ్వా లని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని దేశంలో అత్యధికంగా పంజాబ్లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని ఆయన అన్నారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను(ఈగల్)ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్,జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఆర్గనైజర్లు రఘుపతి,విజయ,శ్రీకాంత్,శ్యామల,దొరసాని, జీఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,కృష్ణవేణి,వనిత, రాయికల్ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.